

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్
బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా
ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి
పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా
కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా
CHILD LINE 1098 NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE
1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

IN ANY EMERGENCY
DIAL
100
TELANGANA POLICE
www.tspolice.gov.in
@ Telangana State Police

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



Free

# తేనెపలుకులు - 1

# తెలుగు వాచకం

## ఒకటో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

పిల్లలూ!

కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.



వినండి - మాట్లాడండి



చదువండి



రాయండి



సృజనాత్మకత

## బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



3



4



SCERT TELANGANA



# తేనెపలుకులు - 1

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## ఒకటో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ,** ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయవిద్య కళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకురాలు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు :**
1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **ఉత్తమ్,** చిత్రకారుడు, కార్టూనిస్టు, స్టార్ ఫీచర్స్, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**పి.వి.శ్రీహరి**
అదనపు సంచాలకులు,
సమగ్ర శిక్షా అభియాన్,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వెంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22





SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2018*
*New Impressions 2019, 2020, 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# ముందుమాట

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన సంస్కృతి, మన సాహిత్యం , మన చరిత్ర, మన వైభవం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. తెలుగు ప్రజల భాష. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషావినియోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, గుజరాతీ, తమిళంతో పాటు ఎన్నో గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018–19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఈ వాచకం రూపొందింది.

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉన్నదని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా నిరూపించారు. ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ భాషలను నేర్చుకొని వినియోగించే సామర్థ్యం పిల్లలందరికీ ఉంది. ఏ భాషకైనా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉన్నా, తమ పరిసరాలలో అర్థవంతమైన, సందర్భోచిత సన్నివేశాలలో భాగస్వాములైన పిల్లలు తమకున్న భాషాసామర్థ్యాన్ని వినియోగించుకుని, పిల్లలందరూ భాష(ల)ను అత్యంతసహజంగా, సులువుగా ఆయా భాషల్లో తమ భాషా వ్యవహారాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం నేర్పాల్సి ఉంటుంది. ఆ తదుపరి చదువడం, రాయడం నేర్పాల్సి ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని 'తేనెపలుకులు–1' అనే పేరుతో ఒకటో తరగతికి ఈ పాఠ్యపుస్తకాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ రూపొందించింది. ఈ వాచకంలో నాలుగు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి 'అమ్మ', 'నాన్న', 'మంచి అలవాట్లు', 'బడి' గురించి అభినయ గేయాలున్నాయి. రెండో విభాగంలో పిల్లలు మాట్లాడడానికి వీలుగా దైనందిన జీవితానికి చెందిన సన్నివేశ చిత్రాలున్నాయి. వీటి ద్వారా పిల్లలతో తమ గురించి, కుటుంబం గురించి, పండ్లు, పూలు, కూరగాయలు, తినుబండారాలు, పక్షులు, జంతువులు, ఇంట్లో వస్తువులు, బడిలో వస్తువులు మొదలగువాటి గురించి మాట్లాడించవచ్చు. మూడో విభాగంలో పిల్లలు చదువడం అభ్యాసం చేయించడానికి చిత్రాలు–పదాలు, వర్ణమాల, సరళపదాలున్నాయి. నాలుగో విభాగంలో పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలను, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలను చేర్చారు. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

ఒకటో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం ప్రారంభంలో ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఒకటో తరగతిలో తెలుగునేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళపదాలు చదువడం, రాయడం వంటివి చేయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత మాట్లాడించడం, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకోసం దిశా నిర్దేశం చేసిన గౌరవ ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు **శ్రీ కడియం శ్రీహరి** గారికి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి **శ్రీమతి రంజీవ్ ఆర్. ఆచార్య** గారికి, సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ ఉపన్యాసకురాలు డా॥ ఎం.రమాదేవి గారికి, కో–ఆర్డినేటర్ శ్రీ సువర్ణ వినాయక్ ప్రధానోపాధ్యాయులు గారికి, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 02-06-2018
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA







# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని బోధించడానికి ముందు ఉపాధ్యాయులకు సూచనల ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను, అభ్యసనా ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.
- ఈ పాఠ్యపుస్తకంలో నాలుగు విభాగాలున్నవి. మొదటి విభాగంలో పిల్లలకు తెలుగు భాషను పరిచయం చేయడానికి వీలుగా 'పాడుదాం' పేరుతో అభినయ గేయాలున్నవి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- రెండవ విభాగంలో పిల్లలతో మాట్లాడించడం కోసం 'మాట్లాడుదాం' అనే పేరుతో ఆరు సన్నివేశ చిత్రాలు ఉన్నవి. ఒక్కొక్క సన్నివేశ చిత్రంలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా పిల్లలతో మాట్లాడించాలి. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్, జూలై మాసాల్లో వీటిని బోధించాలి. ఇవి పూర్తయ్యేసరికి పిల్లలు తమ గురించి, తమ కుటుంబం, కుటుంబ సభ్యుల గురించి, తినుబండారాలు / ఆహార పదార్థాలు, పండ్లు, పూలు, కూరగాయలు, పక్షులు, జంతువులు, ఇంటిలోని వస్తువులు, బడి, బడిలోని వస్తువులు మొదలగువాటి గురించి చెప్పగలగాలి.
- మూడవ విభాగం పిల్లలకు చదువడాన్ని పరిచయం చేయడానికి ఉద్దేశించినది. ఇందుకోసం 'చదువుదాం' పేరుతో బొమ్మలు-పదాలు, వర్ణమాల, పదాల జాబితాను ఇచ్చారు. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూలై మాసంలో వీటిని బోధించాలి. ఇందుకోసం తప్పనిసరిగా వర్ణమాల, అక్షరాలు, పదాల కార్డులను, పదజాల పట్టికలను రూపొందించుకొని పిల్లలకు భాషాక్రీడలు, కృత్యాల ద్వారా అభ్యాసం కల్పించాలి. ఇది పూర్తయ్యేసరికి పిల్లలు వర్ణమాలలోని అక్షరాలను, సరళ పదాలను చదువగలగాలి. ఆ తరువాతనే నాలుగవ విభాగాన్ని బోధించాలి.
- నాలుగవ విభాగం పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 16 పాఠాలున్నవి. ఇందుకోసం సరళ పదాలను రూపొందించడానికి వీలుగా దృశ్యాల్యలతో కూడిన కీలక పదాలను ఎంపికచేసి పాఠాలుగా పొందుపరిచారు. వీటిని బోధించడానికి 80 పీరియళ్ళు అవసరమౌతాయి. వీటిని ఆగష్టు మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి. ఒక్కొక్క పాఠానికి సగటున 5 పీరియళ్ళు వినియోగించుకోవచ్చు.
- మొదటి పీరియళ్ళో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు.
- రెండవ పీరియళ్ళో గేయంలోని కీలక పదాన్ని, కీలక పదంలోని అక్షరాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి. 'వినడం-మాట్లాడడం'లోని ప్రశ్నల ద్వారా పిల్లల్ని మాట్లాడించాలి. అదనపు ప్రశ్నలు కూడా అడగాలి.
- మూడవ పీరియళ్ళో చదువడం అభ్యాసాలను నల్లబల్లను ఉపయోగించి నేర్పాలి. ఆ తదుపరి పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను చేయించాలి. ఈ పీరియళ్ళో తప్పనిసరిగా వర్ణమాలను వినియోగించాలి. ఈ పాఠంలో గుర్తించిన కీలక పదంలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయాలి.

SCERT TELANGANA







❖ నాలుగవ పీరియడ్లో రాయడం అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి. రెండు గీతల మధ్యలో ఎలా రాయాలో పిల్లలకు నల్లబల్లపై రాసి చూపించాలి. విద్యార్థులను నల్లబల్లపై రాయమనాలి. ఆ తరువాత చుక్కలు కలుపుతూ రాయడం, అభ్యాసాలలో వ్యక్తిగతంగా రాయడం నేర్పాలి.

❖ ఐదవ పీరియడ్లో సృజనాత్మక అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండవ రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.

❖ ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకంలో (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.

❖ ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే మనం వాటిని తెలుగు భాషలో ఏమంటారో పరిచయం చేయాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.

❖ తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.

❖ నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడంకోసం అభ్యాసాలున్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదాలను చదివించడం, రాయించడానికి అభ్యాసాలు ఉన్నాయి.

❖ పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.

❖ ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికి కింది విధంగా పాఠ్యప్రణాళిక రాయాలి.

1. పాఠంపేరు, 2. అవసరమైన పీరియడ్ల సంఖ్య, 3. సాధించాల్సిన సామర్థ్యాలు, 4. పీరియడ్ల వారీ విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారసేకరణ, 6. ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

❖ నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.

❖ మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని మౌఖికంగా అనగా వినడం, మాట్లాడడం, వర్ణమాల, సరళ పదాలను చదువడం ఆధారంగా నిర్వహించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాసామర్థ్యాలకు చెందిన అభ్యాసాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి.

❖ పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, మేగజైనులు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.

SCERT TELANGANA





# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
కో-ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, మంచిర్యాల.

**డా॥ ఎస్. విజయభాస్కర్,** టి.పి.,
జి.హెచ్.ఎస్., చాంద్రాయణగుట్ట,
హైదరాబాద్.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**కె.కె.వెంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**వొజ్జల శరత్‌బాబు,** స్కూ.అ.,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్,
సోమాజిగూడ, హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**కోట సుకన్య,** ఎస్.జి.టి.,
జి.పి.ఎస్, జవహర్‌నగర్,
ముషీరాబాద్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**పసుల ప్రతాప్,** ఎస్.జి.టి.,
ఎం.పి.పి.ఎస్. గిమ్మ, జైనథ్,
ఆదిలాబాద్.

**కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.,
యం.పి.పి.ఎస్., పీర్యాతాండ,
తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA



## ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

### I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- తరగతి గది, నిత్య వ్యవహారాలకు సంబంధించిన సూచనలు, ప్రశ్నలు విని అర్థం చేసుకోవాలి.
- పరిచిత అంశాలకు చెందిన అభినయ గేయాలు విని అర్థం చేసుకోవాలి.
- ఇంట్లోని, బడిలోని వస్తువుల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడాలి.
- తమ గురించి, తమ కుటుంబ సభ్యుల గురించి, వారు చేసే పనుల గురించి, ఇంట్లోని వస్తువుల గురించి చెప్పగలగాలి.
- రోజూ చూసే పండ్లు, పూలు, కూరగాయలు మొదలగువాటి పేర్లు, వాటి గురించి చెప్పగలగాలి.
- పక్షులు, జంతువుల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడగలగాలి.
- తినుబండారాలు / ఆహార పదార్థాల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడగలగాలి.
- హ్రస్వాలు-దీర్ఘాలు; అల్ప మహాప్రాణాల మధ్య ధ్వని భేదాన్ని గుర్తించాలి.
- వర్ణమాలలోని అక్షరాలను, వీటితో ఏర్పడే సరళ పదాలను, నేర్చుకున్న పదాలు / మాటలు, వాక్యాలను స్పష్టంగా ఉచ్చరించాలి.

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- వర్ణమాలలోని అక్షరాలను విడిగాను, పదాలలోను గుర్తించాలి. స్పష్టోచ్చారణతో చదువాలి.
- సరళ పదాలు ధారాళంగా చదువగలగాలి.
- స్పష్టోచ్చారణతో సరళపదాలు దోషరహితంగా చదువగలగాలి.

### III. రాయడం.

- వర్ణమాలలోని అక్షరాలను అందంగా / సౌష్టవంగా రాయాలి.
- పదాలను, వాక్యాలను చూసి అందంగా రాయగలగాలి.
- సరళ పదాలు తప్పులు లేకుండా అందంగా రాయాలి.

### IV. సృజనాత్మకత.

- పరిచిత బొమ్మలను గీసి, వాటికి రంగులు వేయాలి.
- పరిచిత అభినయ గేయాలకు అభినయం చేయాలి.
- బొమ్మల ఆధారంగా సంభాషణలు చేయగలగాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా అనగా పరిచితమైన సన్నివేశానికి అభినయం చేయగలగాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22





# విషయ సూచిక


| క్ర. సం. | పాఠం పేరు | నేర్చుకోవాల్సినవి | పీరియడ్లు | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | పాడుదాం | అభినయంతో పాడడం వినడం,అర్థం చేసుకోవడం | 10 | జూన్ | |
| | 1) అమ్మ | | | | 2 |
| | 2) నాన్న | | | | 3 |
| | 3) మంచి అలవాట్లు | | | | 4 |
| | 4) బడికి పోదాం | | | | 5 |
| II. | మాట్లాడుదాం | వినడం,అర్థం చేసుకోవడం, మాట్లాడడం | 15 | జూన్, జూలై | |
| | 1) ఇల్లు | | | | 6 |
| | 2) తోట | | | | 8 |
| | 3) అంగడి | | | | 10 |
| | 4) వంటలు | | | | 12 |
| | 5) జంతుప్రదర్శనశాల | | | | 14 |
| | 6) బడి | | | | 16 |
| III. | చదువుదాం | వర్ణమాల,పదాలు చదువడం, అక్షరాలు గుర్తించడం | 15 | జూలై | |
| | 1) బొమ్మలు-పదాలు | | | | 18 |
| | 2) వర్ణమాల | | | | 20 |
| | 3) పదాలు | | | | 21 |
| IV. | చదువడం - రాయడం | పాఠంలోని కీలక పదంలోని అక్షరాలు, పదాలు చదువడం, రాయడం | | | |
| | 1) పలక (ప, ల, క) | | 5 | ఆగష్టు | 23 |
| | 2) తబల (బ, త) | | 5 | ఆగష్టు | 26 |
| | 3) అరక (అ, ర) | | 5 | ఆగష్టు | 29 |
| | 4) ఈత (ఈ) | | 5 | సెప్టెంబర్ | 32 |
| | 5) సవరం (స, వ) | | 5 | సెప్టెంబర్ | 35 |
| | 6) ఊయల (ఊ, య) | | 5 | అక్టోబర్ | 38 |
| | 7) శనగ (శ, న, గ) | | 5 | అక్టోబర్ | 41 |
| | 8) ఆట (ఆ, ట) | | 5 | నవంబర్ | 44 |
| | 9) చదరంగం (చ, ద, ర) | | 5 | నవంబర్ | 47 |
| | 10) ఉమ జడ (ఉ, మ, జ, డ) | | 5 | నవంబర్ | 50 |
| | 11) ఇటుక (ఇ) | | 5 | డిసెంబర్ | 53 |
| | 12) ఎలుక - ఏనుగు (ఎ, ఏ, ఐ) | | 5 | డిసెంబర్ | 56 |
| | 13) ఒకటి, ఓడ, ఔషధం (ఒ, ఓ, ఔ) | | 5 | జనవరి | 59 |
| | 14) ఖ, ఛ, ఠ, థ, ఫ | | 5 | జనవరి | 62 |
| | 15) ఘ, ఝ, ఢ, ధ, భ | | 5 | ఫిబ్రవరి | 65 |
| | 16) హ, ళ, క్ష, ఙ, ఞ | | 5 | ఫిబ్రవరి | 68 |


SCERT TELANGANA

